

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 02, ఏప్రిల్ 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# గోలుసుల మల్లయ్య చెరువు కబ్జా



- సుమారు 7 ఎకరాల చెరువు మాయం
- అర్ధరాత్రి వేళ చెరువును మట్టితో కప్పేశారు
- చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన స్థానికులు

2 లో..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )-
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీలోని గోలుసుల మల్లయ్య చెరువుకు దశాబ్దాల కాలం నాటి చరిత్ర ఉంది. దాదాపు ఏడూ ఎకరాల్లో ఉన్న ఈ చెరువును ఆనుకుని కొన్ని గ్రామాలు ఉన్నాయి . చుట్టూ ప్రక్కల పరిసరాల్లో భూముల ధర ఎకరా రూ.కోట్లలో ఉండటంతో ఇంకేముంది ఈ చెరువుపై లాండ్ మాఫియా కన్ను పడింది .అధికారుల ,ప్రజా ప్రతినిధుల అండ ఉందంటూ కబ్జాకు తెరలేపారు . సర్వేనెం:137 /3 ఏఏ /2 ,విస్తీర్ణం 1 .35 ఐదు ఎకరాల ఆయాకట్టుతో ఉన్నగోలుసుల మల్లయ్య చెరువును రాత్రికి రాత్రే మట్టితో కప్పేశారు . ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువుకు ఎసరు పెట్టేశారు. ఇంత జరిగినా అధికారులు చోద్యం చూస్తున్నారు. సర్వే చేస్తామంటూ నింపాదిగా చెబుతున్నారు. ఈ వ్యవహారాన్ని చూసి ఆ గ్రామస్థులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపకల్పన

- త్రాగునీటి సరఫరా పరిశీలనకు ప్రత్యేక అధికారుల నియామకం
- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు
- పాఠశాలలో మౌళిక వసతుల పనులు సకాలంలో పూర్తి చేయాలి
- ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ నియంత్రణకు చర్యలు చేపట్టాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి




2 లో..

## ఈవియం, వివిప్యాట్లపై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలి

- ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ప్రతిక్‌జైన్

పాల్వంచ సూర్య (మేజర్‌న్యూస్) -
పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించు సిబ్బంది ఈవియం, వివిప్యాట్ల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని పినపాక నియోజక వర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతిక్ జైన్ తెలిపారు. సోమవారం పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ల శిక్షణా తరగతులను, అసెంబ్లీ కాన్స్టెన్సీ లెవెల్ మాస్టర్ ట్రైనిలు ఎన్నికల వీధులకు హాజరైన సిబ్బందికి ఇస్తున్న శిక్షణను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ విధులు నిర్వహించు సిబ్బందికి ఫారం 12, ఫారం 12-ఏలను శిక్షణా కార్యక్రమాలు నిర్వహించు కేంద్రాలలో అందచేస్తున్నట్లు చెప్పారు. విధులు నిర్వహించు సిబ్బంది అదే నియోజకవర్గంలో విధులు కేటాయించినట్లయితే వారు ఈడిని తీసుకోవడం ద్వారా (ఎన్నికలు విధులు ధృవీకరణ పత్రం) ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫారం 12ఏలను అందచేయాలన్నారు.

2 లో..











# గోలుసుల మల్లయ్య చెరువు కబ్జా









**-రియల్ వెంచర్లతో సొమ్ము చేసుకునేందుకు**

చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనిలో సర్వెనెం:137 /3 ఏఏ /2 ,విస్తీర్ణం చెరువు ఉందని సర్వే రికార్డుల్లో ఉంది. ఈ చెరువుకు సమీపంలో కొన్ని ప్రైవేటు పట్టా భూములున్నాయి.ఎ సమీపంలో రియల్ వెంచర్లు పదుల సంఖ్యలో ఉన్నాయి. కిలో మీటర్లలోపునే అపార్ట్మెంట్లు నిర్మాణమవుతున్నాయి. ఈ నేపథ్యంలో రియల్ అక్రమార్కులు.. చెరువును మింగేస్తున్నారు.

**జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం**

తరతరాలుగా ఉన్న చెరువును కబ్జా చేస్తే ఊరుకోం. గ్రామస్థులంతా ఈ విషయంపై కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసాం . చెరువును కాపాడుకునేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధం.

**-పూర్వీకుల కాలం నాటిది**

చెరువు పూర్వీకుల కాలం నాటిది. ఒకప్పుడు స్నానాలు చేసేవాళ్లం. ఈ నీటినే తాగేవాళ్లం. రాత్రికిరాత్రే చెరువు కప్పడంతో ఏం జరుగుతుందో తెలియడం లేదు. నా చిన్నప్పటి నుంచీ ఇది ప్రభుత్వ చెరువుగానే అనుకున్నాను. ఇలా చేస్తారని కలలలో అనుకోలేదు.

**భూపతి అశోక్ ,సారయ్య కాలనీ**

# పాన్ షాపులను తనిఖీ చేసిన ఎస్ఐ..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**

మండలంలోని పలు పాన్ షాపులను సోమవారం సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. షాపులలో మత్తు పదార్థాలు విక్రయాలు జరుగుతున్నాయేమో అని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం మండలంలోని పాన్ షాపులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత చెడు మార్గాలకు అలవాటు పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు.మండలంలో మత్తు పదార్థాలు సేవించిన , విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది

# ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపకల్పన

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - రానున్న రెండు నెలల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి, జనావాసానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై, వడదెబ్బ తగలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉండి, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామన్నారు. త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల, గ్రామస్థాయిలలో ప్రత్యేక అధికారులను నియమించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు.

**- గ్రామస్థాయిలో త్రాగునీటి సరఫరాకు కార్యాచరణ రూపొందించాలి**

స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను



వినియోగించుకుంటూ గ్రామ స్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు. పట్టణాలలో, గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు. త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ సక్రమంగా నిర్వహిస్తే ఎటువంటి త్రాగునీటి ఇబ్బందులు ఎదురు కావని సీఎస్ పేర్కొన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రతి రైతు వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి.ఎస్.అన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంకఅలా అధికారులతో మాట్లాడుతూ త్రాగునీటి సరఫరా అంశాన్ని పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజు పర్యవేక్షించాలని, జిల్లాలో సజావుగా త్రాగునీటి సరఫరా జరిగే విధంగా ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల జిల్లాలో 697 పాఠశాలల్లో అన్ని పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సీఎంఆర్‌కు సంబంధించి రైస్ మిల్లులను తనిఖీ చేసి నివేదికలు అందజేయాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో, ఎంపీడీవో శ్రీధర్ కార్యాలయాల్లో త్రాగునీరు కేంద్రాలు ప్రారంభించాలని, అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను కలెక్టర్డాక్టర్ ప్రియాంక అలా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎస్ ఈ ఇరిగేషన్ వెంకటేశ్వరరెడ్డి, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శిరీష, డిసిహెచ్ఎస్ రవిబాబు, డీఎం సివిల్ సప్లై త్రినాథ్‌బాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి రుక్మిణి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా ఉద్యానవన శాఖఅధికారి సూర్యనారాయణ, ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ తిరుమలేష్, జిల్లా సహకారశాఖ అధికారి కుర్షిద్, అని మున్సిపాలిటీల కమిషనర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవియం, వివిప్యాట్లపై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలి







ఓటు ఉన్న పార్లమెంటు నియోజకవర్గం కాకుండా మరొక నియోజకవర్గంలో విధులు కేటాయించినట్లయితే అటువంటి వారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఫారం నెంబరు 12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈవియంకు వివిప్యాట్లు అనుసంధానం చేయడంపై అవగాహన కల్పిస్తున్నామని సిబ్బంది ఇట్టి విషయంలో పూర్తిగా అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓట్లు వివరాలను ప్రిసైడింగ్ అధికారులు 17 సి ద్వారాను, రిజిష్టర్ ఆఫ్ ఓటర్సు వివరాలను 17-ఏ ద్వారాను అందచేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రంలో ఈడిసి ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్న ఓటర్ వివరాలను కూడా నమోదు చేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయు రోజున సిబ్బందికి చెక్లిస్టును అందచేయాలని అట్టి చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ తీసుకునేటపుడు పరిశీలన చేయడానికి సులభతర మౌతుందని ఈ శిక్షణకు 254 మంది సిబ్బంది హాజరయ్యారని, పోలింగ్ విధులు నిర్వహించు సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్ పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్నట్లు చెప్పారు. గతంలో విధులు నిర్వహించిన అనుభవం సిబ్బందికి ఉన్నదని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడానికి కృషి చేయాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఏఈ ఆర్వో రాఘవరెడ్డి, నోడల్ ఆఫీసర్ బాబురావు, తాసిల్దారులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింట ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)– మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ నుంచి పోటీలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రంథాలయ మాజీ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో ఆయన కలిసి పట్టణంలో పలు కాలనీల లో ఇంటింటికి బొట్టు అనే కార్యక్రమం ద్వారా ప్రచారం నిర్వహించారు. అనంతరం భోగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఇష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలు ప్రభత్వం అధికారం చేపట్టిన నాటినుండి 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను ఇచ్చిన మాట ప్రకారమే అమలు చేసిందన్నారు. రాష్ట్ర ప్రజా సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పనిచేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర లో ప్రజలు, రైతన్నలు సుభిక్షంగా ఉండాలంటే సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అంటే కాంగ్రెస్ ప్రభత్వం అధికారంలో పది కాలాలు కొనసాగుటకు ప్రజల ఆశీర్వదించాలని ఆయన కోరారు. అలాగే పార్లమెంట్ స్థానాలకు త్వరలో జరగబోయే ఎన్నికల్లో మహబూబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలచిన బలరాం నాయక్ కు ఓటేసి గెలిపించుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి కి నోచుకోని భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాగాల శ్రీనివాస రెడ్డి, రామిరెడ్డి, రంగా,భాష, రాణి, కల్యాణి, కుమారి, రూప, జానకి,జయ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా







కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించు సిబ్బంది ఈవియం, వివిప్యాట్ల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. సోమవారం కొత్తగూడెం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల, లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శిక్షణా తరగతులను ఆమె పరిశీలించారు. పోలింగ్ విధులు నిర్వహించు సిబ్బందికి ఫారం 12, ఫారం 12–ఏలను శిక్షణా కార్యక్రమాలు నిర్వహించు కేంద్రాలలో అందచేస్తున్నట్లు చెప్పారు. విధులు నిర్వహించు సిబ్బంది అదే నియోజకవర్గంలో విధులు కేటాయించినట్లయితే వారు ఈడిని తీసుకోవడం ద్వారా (ఎన్నికలు విధులు ధృవీకరణ పత్రం) ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫారం 12ఏలను అందచేయాలని చెప్పారు. ఓటు ఉన్న పార్లమెంటు నియోజకవర్గం కాకుండా మరొక నియోజకవర్గంలో విధులు కేటాయించినట్లయితే అటువంటి వారు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఫారం నెంబరు 12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈవియంకు వివిప్యాట్లు అనుసంధానం చేయడంపై అవగాహన కల్పిస్తున్నామని సిబ్బంది ఈ విషయంలో పూర్తిగా అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓట్లు వివరాలను ప్రిసైడింగ్ అధికారులు 17 సి ద్వారాను, రిజిష్టర్ ఆఫ్ ఓటర్సు వివరాలను 17–ఏ ద్వారాను అందచేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఈడిసి ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్న ఓటరు వివరాలను కూడా నమోదు చేయాలని తెలిపారు. విధులు కేటాయించబడిన సిబ్బంది అందరూ విధులకు హాజరయ్యారా లేదా అన్ని వివరాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాజరు కాని వారిపై ఎన్నికల సంఘ నియమ నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయు రోజున సిబ్బందికి చెక్లిస్టును అందచేయాలని అట్టి చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ తీసుకునేటపుడు పరిశీలన చేయడానికి సులభతరమవుతుందన్నారు. నిర్వహిస్తున్న మొదటి శిక్షణా కార్యక్రమానికి కొత్తగూడెం నకు 277 మంది, అశ్వారావుపేటకు 282 మంది, ఇల్లందునకు 240 మంది, పినపాకకు 270 మంది భద్రాచలంనకు 210 మంది మొత్తం 1279 మందికి గాను 90 మంది గై హాజరు అయ్యారని వారికీ షాకాజ్ నోటీసులు జరిచేయావల్సింది గా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ విధులు నిర్వహించు సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్ పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్నట్లు చెప్పారు. గతంలో విధులు నిర్వహించిన అనుభవం సిబ్బందికి ఉన్నదని, అందువలన ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడానికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో కొత్తగూడెం ఏ ఆర్ ఓ మధు, ఇల్లందు ఏ ఆర్ ఓ కాశయ్య, భూమి, కొలతలు శాఖ ఏ డి కుసుమ కుమారి, ఇరిగేషన్ ఈ ఈ అర్జున్ రావు, ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, సుజాతానగర్ తహసీల్దార్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ఏర్పాటుతో నేరస్తులకు చెక్

**–భద్రాచలం అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పారితోస్ పంకజ్**



భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)– సీసీ కెమెరాలతో నేరస్తులకు చెక్ పెట్టడానికి అవకాశం ఉందని పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని భద్రాచలం ఏ ఎస్ పి పారితోష్ పంకజ్ పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. అందుకు భద్రాచలం పట్టణ ట్రాఫిక్ ఎస్ ఐ మధు ప్రసాద్ సీసీ కెమెరాల ఏర్పాటు అవస్యకతపై పట్టణంలో అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.అందుకు స్పందించిన ఆటో యూనియన్ నాయకులు, ఇండస్ట్రియల్ యూనియన్ నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 32 సీసీ కెమెరాలకు సహకారం అందించడంతో పట్టణంలో 32 సీసీ కెమెరాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు నూతన సీసీ కెమెరాలను ఏఎస్పి పరిశీలించి అనంతరం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆటో యూనియన్ నాయకులను, ఇండస్ట్రియల్ యూనియన్ నాయకులను అభినందించారు. అనంతరం ఏ ఎస్ పి పారితోస్ పంకజ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రముఖులు, వ్యాపారస్తులు, తదితరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇది తాత్కాలికం కాకుండ ఈ కార్యక్రమం అనేది ఒక నిరంతర ప్రక్రియ గా ఉంటుందని తెలిపారు. ప్రజలను చైతన్యపరిచి సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాదను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మధు ఎస్ఐ మధు ప్రసాద్, ఎస్ఐ పీ.వీ.యన్.రావు, ఎస్ ఐ విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**–మండల వ్యవసాయశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి**




అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్) – ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ మండల వ్యవసాయశాఖ అధికారి శీలం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం గుంపెన సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ మండలంలో గుంపెన, ఊటుపల్లి, నామవరం, తెలిజెర్ల, అబ్బుగూడెం, అన్నపురెడ్డిపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి ప్రకటించిన మద్దతు ధర ఏ గ్రేడ్ రకం క్వింటాకు రూ 2203 లు , సీ గ్రేడు రకం క్వింటాకు రూ 2183లు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు,గుంపెన సొసైటీ అధికారులు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలి

**–వైద్యురాలు ప్రియాంక**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – వేసవికాలం దృశ్య రోజు రోజుకి అధిక ఉష్ణోగ్రత నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక సూచించారు. సోమవారం మండల పరిధిలోని గుంపెన హెచ్ కాలనీ పరిధిలో జామాయిల్ స్టాక్ పాయింట్ వద్ద పనిచేస్తున్న కూలీలకు వేసవి కాలం దృశ్య తీసుకోవలసిన జాగ్రత్తలపై ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ కూలీలు ఉదయం, సాయంకాలం వేళలో మాత్రమే పనిచేయాలని, తలకి టోపీ, టవల్, రోమల్, ధరించాలని, విరిగా ద్రవపదార్థాలతో కూడిన మంచినీటిని త్రాగాలని, వీలైనంతవరకు నీడలోనే పని చేయాలని, తల తిరగడం, జ్వరం, వాంతులు, నీరసం లాంటి లక్షణాలు ఉంటే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ ఐ వెంకటేశ్వరరావు, హెచ్ఇఓ కృష్ణయ్య, హెచ్ఎ ప్రేమలత, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ గిరిజన విద్యార్థులకు పరీక్షల తేదీ ఖరార్



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ గిరిజన సంక్షేమ ట్రైబల్ వెల్ఫేర్ వరంగల్ జిల్లా అశోక్ నగర్ సైనిక్ స్కూల్లో ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో ప్రవేశానికి 18 మార్చ్ 2024 వరకు దరఖాస్తు చేసుకున్న గిరిజన విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష ఈనెల 7వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడునని, అలాగే మొదటి సంవత్సరం ఇంటర్ ఎంపీసీలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఆ ప్రవేశ పరీక్ష ప్రతిభా కళాశాల (ఎస్ ఓ ఈ )ఖమ్మంలో జరుగునని ఆయన తెలియజేశారు.ఈ ప్రవేశ పరీక్షకు హాజరగు గిరిజన విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొని పరీక్షలు రాయాలని, ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్, తుమ్మి వెంకటేశ్వరరాజు ప్రకటన విడుదల చేశారు.

## నవోదయ ఫలితాలలో సీట్లు సాధించిన బ్రిలియంట్ విద్యార్థులు




బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – జాతీయ స్థాయి నవోదయ పరీక్ష ఫలితాల్లో బ్రిలియంట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు సీట్లు సాధించినట్లు బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ సోమవారం తెలిపారు. పాఠశాలకు చెందిన కె.హితేంద్ర, కె.నేత్ర నిఖిల్లు నవోదయలో పరీక్ష రాసి సీట్లు సాధించడం పట్ల విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బీఎన్ఆర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఉన్నతమైన స్థాయికి తీసుకు వెళ్లేందుకు పట్టుదలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అద్భుత వాతావరణంలో అన్ని పోటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేందుకు ఏకాగ్రతతో కూడిన శిక్షణ ఇస్తూ విజయాలతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంటాక్ట్ కార్మికులకు వెంటనే ఇఎస్ఐ కార్డులు ఇవ్వండి



**– ఇ.ఎస్.ఐ రీజినల్ డైరెక్టర్, సింగరేణి జిఎంలకు సిఐటియు వినతి**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ వెంటనే ఇఎస్ఐ కార్డులు ఇవ్వాలని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (ఎస్‌సికెఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఇఎస్ఐ రీజినల్ డైరెక్టర్ టి.రేణుకాప్రసాద్, సింగరేణి జిఎం పర్సనల్ బి.హన్మతరావులకు వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ కల్పించేందుకు 2022లోనే సింగరేణి యాజమాన్యం అంగీకరించి సెంట్రల్ లేబర్ అధికారుల వద్ద ఒప్పందం కూడా చేసింది. కానీ నేటికీ ఈఎస్ఐ అమలుకు నోచుకోలేదన్నారు. సిఐటియు చొరవతోఇఎస్ఐ బోర్డు సైతం సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఇఎస్ఐ సౌకర్యాన్ని కల్పించేందుకు అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఇఎస్ఐ నుండి ఇద్దరు అధికారులు 2024 జనవరి 11 , 12 తేదీలలో సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి సమాచారాన్ని సేకరించారు. సింగరేణి అధికారులతో చర్చించారు. కాంట్రాక్టు కార్మికులను కూడా కలిసి మాట్లాడారు. కానీ నేటి వరకు కాంట్రాక్టు కార్మికులకు ఇఎస్ఐ కార్డులు ఇవ్వలేదని, కార్డుల ప్రక్రియ సైతం ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ అధికారులు సమాచారం అడిగి 3 నెలలు కావస్తున్నప్పటికీ సమాచారాన్ని పంపించడంలో సింగరేణి యాజమాన్యం నుండి ఆలస్యం జరుగుతుందని తక్షణం జాప్యం లేకుండా ఇఎస్ఐ అడిగిన సమాచారాన్ని వాళ్లకు అందించి ఇఎస్ఐ కార్డులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి జనరల్ మేనేజర్ (పర్సనల్) బి.హనుమంతరావుని కోరారు. దీనిపై స్పందించిన జిఎం తక్షణం సమాచారాన్ని ఈఎస్ఐ అధికారులకు పంపించి వీలైనంత త్వరగా ఈఎస్ఐ కార్డులను కార్మికులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు.



# రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయండి...

**– రాజ్యాంగాన్ని మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండబెడదాం..**
**– దళితుల అస్తిత్వాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు**
**– జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి**





చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) – న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వం మూల స్తంభాలుగా భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందిస్తే నేడు అధికారంలో ఉన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నించడం హేయమైన చర్య అని వెంటనే తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని జాతీయ మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గణపతి రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చర్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్ర నేటి నుంచి ఏప్రిల్ 8 వరకు జరగబోవు యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారుల్లోకి వస్తే రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసం అవుతాయని అందుకోసమే జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ రక్షణ యాత్ర రాష్ట్రవ్యాప్తం పర్యటనలో భాగంగా ఈ నెల 4 న జిల్లా కేంద్రం కొత్తగూడెం చేరుకుంటుందని అట్టి యాత్రలో వేలాదిమంది బాల సోదరులు పాల్గొనాలని తిరిగి రాజ్యాంగ రక్షణయాత్ర ముగింపు సభ ఈ నెల 8న హైదరాబాదులో ఉంటుందని వేలాదిగా మాల సోదరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు గౌరవ అధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్ రావు, మండల అధ్యక్షుడు రంజా రాజా, కారంపూడి సాల్మన్‌రాజు, తోటమల్ల వరప్రసాద్, కొంగూరి సత్యనారాయణ, తోటమల్ల కృష్ణారావు, ఇప్పా ప్రభుదాసు, తోటమల్ల విజయరావు, నిట్ట ఆబ్బులు, రుంజా సుమన్, కర్రి సంతోష్, ఏనుటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో మెరిసిన గ్రావిటి స్కూల్ విద్యార్థి



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – టేకులపల్లి మండల కేంద్రంలోని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ విద్యార్థి ఆదివారం వెలువడిన జాతీయ స్థాయి నవోదయ ఫలితాలలో రిషి అనే విద్యార్థి సీటు సాధించినట్లు గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ చైర్మన్ బోడ పూనియనాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అద్భుతమైన వాతావరణంలో అన్నీ పోటీ పరీక్షలకు గాను విద్యార్థి ఏకాగ్రతతో కూడిన శిక్షణ ఇస్తూ పోటీ ప్రపంచంలో ఎటువంటి పోటీనైనా ఎదుర్కొనే విధంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకొని చిన్నవయస్సు నుండే సమాజంలో విద్యా అవశ్యకాన్ని గుర్తించి పిల్లల భవిష్యత్తు సువర్ణ యుగం చేయడమే ఆశయమని అన్నారు. అంతేకాకుండా విద్యార్థుల సాధించిన ఈ విజయం ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని మున్ముందు బ్యాచ్‌లను కూడా ఇదే విధంగా శిక్షణతో సీట్లు సాధించే విధంగా తయారు చేయడానికి మా సంస్థ ఎప్పుడు అహర్నిశలు శ్రమ పడుతూనే విద్యార్థుల ఆశలు చిగురించేలా చేస్తుందని తలిదండ్రులకు, విద్యార్థులకు మిఠాయిలు పంచి అభినందించారు.

## గ్లోబల్ టెండర్లను రద్దు చేయాలి- ఐఎఫ్‌టియు

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):** కోయగూడెం ఓపెన్ కాస్ట్ నుండి ఇల్లందు సిఎస్‌పికి రవాణా చేస్తున్న బొగ్గు టిప్పర్ల టెండర్లను సాధారణ టెండర్లుగా నిర్వహించాలని గ్లోబల్ పద్ధతిని విరమించుకోవాలని భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ సోమవారం డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్లోబల్ టెండర్ ద్వారా టెండర్ దక్కించుకున్న శ్రీదేవి ట్రాన్స్పోర్ట్ టెండర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కోయగూడెం ఓసి ని నమ్ముకుని ఆస్తులను అమ్ముకొని టిప్పర్లు కొనుక్కొని డ్రైవర్స్ లు ఓనర్స్ గా కొనసాగుతున్న నిరుపేద టిప్పర్ ఓనర్స్ పై ఈ టెండర్లు వారి జీవనోపాధిని దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్లోబల్ టెండర్ విధానాన్ని రద్దు చేయాలని లేని యెడల ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో కలిసి వచ్చే కార్మిక సంఘాలతో ఐక్య ఆందోళన కార్యక్రమా లు నిర్వహిస్తామని హెచ్చరించారు. గతంలో కోల్డ్ ట్రాన్స్పోర్ట్ వివాదంలో ఓనర్ల మధ్య అనేక వివాదాలు జరిగి భౌతిక ఘర్షణలకు దారితీసాయని, అలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకొని స్థానిక టిప్పర్ యజమానులకు అవకాశం కల్పించాలని కోరారు.

## మోరంపల్లి బంజర్ చెక్ పోస్ట్ లో రూ 1.20లక్షల నగదు పట్టివేత

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)– ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలో పరిధిలోని మోరంపల్లిబంజర్ లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్ ఈ చెక్ పోస్టు వద్ద సోమవారం అధికారులు వాహనాలు తనిఖీ చేస్తుండగామహబూబాబాద్ నుంచి భద్రాచలం వెళుతున్న మినీ వ్యాన్ లో ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.1.20లక్షలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదును ఎస్సై నాగభిక్షంకు అధికారులు అప్పగించారు. ఈ తనిఖీల్లో ఎస్ఎస్ఈ బృందం మెజిస్ట్రేట్ హెడ్ చెన్నం పృధ్వీతేజ, హెడ్ కానిస్టేబుల్ కె.వెంకటేశ్వర్లు, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## నేడు రైతు పంటలు సమస్యల పరిష్కారం కోసం దృశ్య శ్రావణ మధ్యమం..

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –మండల రైతుల పంట సమస్యల పరిష్కారం కోసం ములకలపల్లి మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక వద్ద దృశ్య శ్రావణ మధ్యమం ద్వారా ఉన్నత రైతు అధికారులు ప్రొఫెసర్లు ఆధ్వర్యంలో మంగళవారం పంట సమస్యలు పరిష్కరించబడతాయని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ రైతులు పండించే పంటల సమస్యల పరిష్కారం కోసం టెలివిజన్ ద్వారా వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు శాస్త్రవేత్తలతో వివిధ రకాల పంటల యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు తీసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే శాస్త్రవేత్తల ద్వారా సమగ్ర పోషకాలు, యాజమాన్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని కోరారు. మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపి ఐఏఎస్ అగ్రికల్చర్ ఆఫీసర్, డాక్టర్ ఏ మాధవి సైంటిస్ట్, కొర్ర శంకర్, రామచంద్రారెడ్డి, దృశ్య శ్రావణ మధ్యములో పాల్గొని రైతుల పంట సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు.

## రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**– ఏడీఏ తాతారావు**

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) – మండలంలో రైతులు పండించిన ధాన్యం పంటను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని మణుగూరు ఏడీఏ ఎ తాతారావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని సంజీవరెడ్డిపాలెం, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, మోరంపల్లిబంజర్, సోంపల్లి, లక్ష్మీపురం, కృష్ణసాగర్, ఇరవెండి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతులు తమ వరిధాన్యాన్ని ఆరబెట్టుకుని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శంకర్, ఏఎంసీ గ్రేడ్–3 సెక్రటరీ నిర్మల, సొసైటీ సీఈవో బీవీ.ప్రసాద్, సహకార సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాలు పట్ల అవగాహన సదస్సు

**సత్తుపల్లి టౌన్,ఏప్రిల్ 1,సూర్య న్యూస్:**
అగ్నిమాపక సేవవిభాగం,ఆధ్వర్యంలో సోమవారం స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించారు.స్థానిక ఫైర్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వరదలు వచ్చినప్పుడు సంభవించే ప్రమాదాలు,షార్ట్ సర్క్యూట్స్ సందర్భాల్లో ఏర్పడే కరెంటు ప్రమాదాలు,మంటలు వ్యాప్తి కారణంగా జరిగే పలు రకాల అగ్ని ప్రమాదాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు ఫైర్ మన్ కృష్ణప్రసాద్, వెంకటేశ్వరరావు, సిబ్బంది ఫైజుద్దీన్,నరేష్ ,వీరబాబు ,గోపి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు, విపత్తులు సంభవించినప్పుడు వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఫైర్ సిబ్బందికి సహకరించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఆపదమిత్ర కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు.




# అక్రమ మద్యం అమ్మకాలపై కొరడా..

## ఎక్సైజ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ దాడులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
అనుమతులు లేని అనధికారిక మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై, గుడుంబా స్థావారాలపై ఎక్సయిజ్ శాఖ కోరాడ ఝులిపించారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో డిపిఎం ఖమ్మం ఆదేశాలతో ఖమ్మం ఈసిఐ కరుణశ్రీ ఆధ్వర్యంలో సోమవారం పెనుబల్లి, కల్లూరు, రాళ్ల బంజర్, లక్ష్మి పురం, రామకృష్ణ పురం, దాడులు నిర్వహించి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. రాళ్ళ బంజర శివారు ప్రాంతంలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి రెండు లీటర్ల నాటుసారని స్వాధీనం చేసుకుని 50 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేసి లక్ష్మిపురం గ్రామానికి చెందిన భానోతు రమేష్ పై కేసు నమోదు చేసినట్లు ఈసీఐ కరుణశ్రీ తెలిపారు. పెనుబల్లి మండలం వియం బంజర్ సెంటర్ లోని ఎన్నికల కోడ్ సమయంలో కూల్డ్రింక్ షాపులో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్న సమాచారంతో స్పెషల్ టాస్క్ ఫోర్స్ దాడి చేసి 26 మద్యం సీసాలు,4 బీర్ సీసాలు, 4 బ్రీజర్ సీసాలు స్వాధీనం చేసుకుని దుకాణం యజమాని పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఈసీఐ కరుణ శ్రీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అతిక్రమించి అనుమతి లేని అక్రమ మద్యం అమ్మకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈహెచ్ సి మధు, ఈసియస్ విశ్వనాథం, నరేష్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన డిపో మేనేజర్

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్1, సూర్య న్యూస్**
వేసవికాలం ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ఆవరణలో ఆటో యూనియన్ వారు చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి అన్నారు. బస్టాండ్ ఆవరణ నందు ఆటో యూనియన్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికులకు మినరల్ వాటర్ అందించడం సంతోషకరమైన విషయమని ఏప్రిల్ మే నెలలో ఎండల తీవ్రత అధికంగా ఉండడం వలన ప్రయాణికులకు ఈ చలివేంద్రం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీ ఐ త్రి రాంకుమార్, ఎస్ఎం బాలస్వామి, బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ నాయకులు ఆంబోజు శ్రీనివాసరావు, ఎస్.కె గుమ్ షావలి, నందిపాటి రవి, జీవన్రావు ,బాజీ ,మేకల నాగయ్య, పాల్గొన్నారు.




# సత్సంగం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లిఏప్రిల్1) మండల కేంద్రంలోని సద్గురు సద్గురు ఫౌండేషన్ చలి వేంద్రముల సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలో బస్టాండ్ సెంటర్లో పెద్దమ్మ తల్లి సత్సంగం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.సింగరేణి ఎస్సై నార్లపురం రాజారాం ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సత్సంగం ఏర్పాటు చేయడం గ్రామాలకు మంచి పరిణామం అని పేర్కొన్నారు.సత్సంగాలతో నేటి ఆధునిక సమాజంలో ప్రశాంతమైన జీవన విధానం లభిస్తుందన్నారు.ఎండాకాలంలో మండల కేంద్రానికి అనేకమంది ప్రజలు వస్తుంటారని వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్ర ఏర్పాటు నిర్ణయం అభినందించదగ్గ విషయం అన్నారు. సద్గురు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి సత్సంగం సభ్యులు మైలవరపు సాయి భరత్, చిన్ని శ్రీనివాసరావు, సూర్యదేవర వెంకటేశ్వర్లు, చౌడవరపు రమేష్, ఓరుగంటి రాజు, చిరునోముల రామారావు, ఎర్ర చక్రపాణి, తురక నారాయణ, చిరునోముల మధుబాబు, కంచి రమేష్, పేర్ని వెంకటేశ్వర్లు, మైలవరపు లావణ్య, ఓరుగంటి మాధవిలత, చౌడవరపు కవిత, మంజులబుబ్, గిరి, పూజారి మల్లికార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.





# బి.జే.పి లో పలువురు నేతలు చేరిక





**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :**
ఖమ్మం రూరల్ మండలం , కస్నా తండా గ్రామం నుండి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవి అధ్వర్యంలో తెలంగాణ గిరిజన సంగం రాష్ట్ర కార్యదర్శి అజ్మీరా కిషన్ నాయక్, బానొత్ వీరన్న నాయక్, అజ్మీరా వెంకటయ్య నాయక్ ఈరోజు బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు కి ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ తో కలిసి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై బీజేపీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి నునావత్ భాన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

## విద్యార్థునులకు దుస్తులు పంపిణీ




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పెనుబల్లిలో నూతన వాటర్ ప్లాంట్ ని సోమవారం ప్రారంభించారు. పెనుబల్లి మండలం ఉప్పల చెలక గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల స్వచ్ఛమైన నీరు అందించేందుకు చెరుకూరి రామ సూర్యనారాయణ, రాధ విరాళంతో నూతన వాటర్ ప్లాంట్ నిర్మించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాంబాబు ప్లాంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో తల్లిదండ్రులు లేని పదిమంది విద్యార్థునులకు, నర్సింగ్ చదవబోయే విద్యార్థునులకు రూ.30 వేలు విలువ చేసే దుస్తులను అందజేశారు. వాటర్ ప్లాంట్ కు, విద్యార్థునుల దుస్తులకు ఆర్థిక సహాయం అందించిన చెరుకూరి రామ సూర్యనారాయణ, రాధా, గంగ, బెల్లం శ్రీను, నరసింహారావులకు పాఠశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థునులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ వెంక రమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అన్నదానం

**వైరాసూర్యమేజర్ న్యూస్:**
వృద్ధాశ్రమానికి అవసరాలు తీర్చే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా లైన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో వివిధ రకాలైన సేవలు అందిస్తున్నామని లైన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు గొల్లపూడి వృద్ధాశ్రమం నందు బొజ్జ మురళీకృష్ణ వర్ధంతి సందర్భంగా వారి శ్రీమతి ధనలక్ష్మి, కుమారుడు శివకృష్ణ గార్ల సహకారంతో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుమార్తె మౌనిక అల్లుడు కొణతాలపల్లి సుజిత్, మనవడు సచేతన్ కృష్ణ, వియ్యంకుడు కొణతాలపల్లి వెంకట సుబ్బారావు, క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, చింతోజు నాగేశ్వరరావు, గంజినబోయిన రామకృష్ణ తాడికొండ రాము , ఆశ్రమ నిర్వాహకులు విజయ, నరసింహారావు ప్రసాదు తదితరులు పాల్గొని నివాళులు అర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినారు.



# తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ (టీజీపీఏ) రాష్ట్ర కమిటీ



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఖమ్మం జిల్లా ఆదేశాల మేరకు సోమవారం నాడు ముదిగొండ మండలం నూతన టీజీపీఏ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కోటా లోకేష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు వరకాల విజయకుమార్, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ యాతాకుల ఈదయ్య, కట్టకూరి సురేష్, కట్టకూరి శ్రీను బలంతు వీరబాబు, ఇరుకు వెంకటేశ్వర్లు, ఇరుకు ఉపేందర్, తుడుము నాగేశ్వరావు, కొమ్ము రవి, ఉసికెలు ఉపేందర్, వడ్డే నరసయ్య, దోమల అశోక్, దోమల అనూష, కొమ్ము బేబీ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన నల్లంటి అమృత



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 1, సూర్య న్యూస్**
అనేక సాధారణ అంశాల వెనుక గల విజ్ఞాన విషయాలపై వినూత్న విశ్లేషణతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో బేతుపల్లికి చెందిన జర్నలిస్టు నల్లంటి మోహన్ కుమార్తె అమృత స్థానం సంపాదించింది.. అమృత సత్తుపల్లి పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయంలో ఐదవ తరగతి చదువుతున్నది. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వడగల్లు ఎలా ఏర్పడతాయి అనే అంశంపై వినూత్నంగా విశ్లేషణ ఇచ్చిన అమృత తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో పేరు నమోదు చేసుకుంది.తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న చిన్నారి అమృత కు 15వ బెటాలియన్ కమాండెంట్ వెంకట రాములు సర్టిఫికెట్ ను అందజేశారు. అమృతను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

# కాంగ్రెస్ నేతటోనీ చొరవతో రోడ్డు గుంతల పూడ్చివేత..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 1 ) మండలంలోని సినిమా హాల్ సెంటర్, అంబేద్కర్ సెంటర్లలో త్రాగునీరు లికేజీ రిపేరు కోసం తీసిన గుంతలను కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ)చొరవతో సోమవారం పూడ్చి వేశారు.త్రాగునీటి పైపుల లీకేజీని సరిచేసిన సిబ్బంది రోడ్డు మధ్యలో గంతలలో మట్టిని ఎత్తుగా పోయటంతో రాత్రి సమయాల్లో వాహనాల రాక పోకలను ఇబ్బందిగా తయారైంది. దీనిని ఎస్సీ సెల్ అధ్యక్షులు టోనీ అధికారులతో మాట్లాడి గుంతల వద్ద సిమెంట్ కాంక్రీట్ చేయించి ఇబ్బందులను తొలగించారు.

# పోలింగ్ విధులుపై ప్రిసైడింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి











**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**
**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
పోలింగ్ రోజున చేయవలసిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలల్లో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు, మధిర, సత్తుపల్లి సెగ్మెంట్ ల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం, వైరా నియోజకవర్గ పీవో, ఏపీవో లకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగులో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్ లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్ యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. గత ఎన్నికల అనుభవాల దృష్ట్యా ఏవేని పొరపాట్లు ఉంటే సరిదిద్దుకొని, ఎన్నికల నిర్వహణ వంద శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. శిక్షణా కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాల న్నారు. ఈ కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఇవిఎం యంత్రాలతో హాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, తహశీల్దార్లు, అధికారులు ఉన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరుకానున్న మంత్రి తుమ్మల

**ఖమ్మం ,సూర్య బ్యూరో:**
నేడు ఉదయం10:30 గంటలకు ఇల్లెందులో నిర్వహించే మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అయిదు జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు, ముఖ్య నాయకులతో పాటు మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ పాల్గొంటారు.



# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలలి: ఎంపీ నామ

**పోట్ల.శ్రీను ను పరామర్శించిన నామ, తాత**
**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**
మండలం తీగల బంజర గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావును ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు పరామర్శించారు.అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నామ సోమవారం పోట్ల. శ్రీనివాసరావు ఇంటికి వచ్చి పరామర్శించిన అనంతరం ఏర్పాటుచేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పని చేయాలని కోరారు.ప్రతి ఒక్కరు ఐక్యంగా పనిచేయాలని గత పార్లమెంట్ లో తనపై చూపిన ప్రేమను జరగబోవు ఎన్నికలో రెట్టింపుగా చూపి భారీ మెజార్టీతో గెలిపించాలని నామ విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, భూటకపు అమలు కానీ గ్యారంటీలతో మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, నీళ్లు అందక సాగుచేసిన మొక్క జొన్న, వరి ప తలు



ఎండిపోతుంటే నష్టపరిహారం ఇవ్వలేదని పంటలు పరిశీలించిన నామ ఆవేదన వ్యక్త%శీ% చేశారు.ఈనెల మొదటి వారం నుంచి నియోజకవర్గస్థాయి, మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తలు ఐక్యంగా పనిచేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోట్ల కవిత, బెల్లం. వేణు, మండల నాయకులు చెల్లా.మోహన్ రావు, ఏలూరి. శ్రీను, పొగుల.శ్రీను, పాస%శీ%గులపాటి.శ్రీను, సి హెచ్ రవి, కృష్ణర్జునరావు, వెంకటేశ్వర్లు, చిరంజీవి, నాగేశ్వరావు, కోవిన్ని.గోపాల్ రావు , ప్రకాష్, వీరన్న, రవీందర్, పాల్గొన్నారు.

## జలగం వెంకట్రావు కు శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నాయకులు



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 1, సూర్య న్యూస్**

భారతీయ జనతా పార్టీ నాయకులు జలగం వెంకట్రావుని బీజే పి నియోజకవర్గ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ణి వీరం రాజు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లా ఉపాధ్యక్షులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు పర్సా రాంబాబు, పాలకొల్లు శ్రీనివాస్, బొర్రా నరసింహారావు, ఆచంట నాగ స్వామి తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వైపరీత్యం ప్రభుత్వం తప్పా

**బిఆర్ఎస్ నేతలు సోయి లేకుండా మాట్లాడుతున్నారు**

**పది ఏండ్లు గా అక్కరకు రాని ప్రాజెక్ట్ పైనే దృష్టి**

**బిఆర్ఎస్ నిర్లక్ష్యంతోనే కరువు**

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):ప్రకృతి వైపరీత్యాన్ని ప్రభుత్వ తప్పుగా భావించి కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గు చేటని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మండిపడ్డారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రబీ సీజన్ ముగింపు దశ కు వచ్చిందని ఈ టైం లో పంట పొలాలు ఎండి పోయాయనడం విడ్డూరంగా ఉందని అన్నారు. పాలేరు జలాశయం అడుగంటడానికి కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. పది ఏండ్లు అధికారం లో ఉండి ఒక్క కాళేశ్వరం ప్రోజెక్ట్ కే డబ్బులు వృధా గా ఖర్చు చేశారని దాని వల్ల వచ్చిన కమిషన్ లతో వారి జేబులు నింపుకున్నారే తప్ప అది ప్రజలకు ఉపయోగ పడేలా లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు మాత్రమే అయిందని ఈ రెండు నెలల ప్రభుత్వంతోనే రాష్ట్రంలో చెరువులు ఎండి పోయాయని, కరువు వచ్చింది అని అనడం హాస్యాస్పదమన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం పది ఏండ్లు అధికారం లో ఉండి సంపద అంతా జలగల పట్టి పీల్చుకొని ఖాళీ ఖజానాను అప్పగించారని విమర్శించారు. జిల్లాల్లో బిఆర్ఎస్ శఖం ముగిసిందని ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని చెరువుల దగ్గరకు పోయి మీరు కార్చే ముసలి కన్నీరు ప్రజలు అర్థం చేసుకోగలరని ఎద్దేవ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఉనికి చాటుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాత పార్టీ అని ఖచ్చితంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ చేసిన తప్పిదాలు బయట పడుతుండటంతో దానిని కప్పి పుచ్చుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై గుడ్డ కాల్చి వేస్తున్నారని అన్నారు. గతంలో పంట నష్ట పరిహారం చెల్లించిన దాఖలాలు ఏమైనా ఉన్నాయా అని విమర్శించారు. జిల్లాలో ఉన్న కీలక బి ఆర్ ఎస్ నేతలు మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఇప్పటి వరకూ మీరు జిల్లాకు చేసిన ఒక్క మంచి చెప్పాలని డిమాండ్ చేశారు. కరువుకు కారణం అయిన వారు కరువు గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించిన్నట్టు ఉందని వ్యాఖ్యానించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రజా పక్షపాత పార్టీ అని ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ఆరోపణలు చేయడం భాదాకరమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల నుండే ఎన్నికల మ్యానిఫెస్టోను అమలు పరుస్తున్న ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. పది ఏండ్లు గా ఒక ముఖ్యమంత్రే రాష్ట్రంలో ఇంజనీర్ గా ఉన్నారు అయినా ప్రాజెక్టులో నీళ్ళు ఎందుకు నింపలేకపోయారో అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తమ ఉనికి చాటుకోవడానికి బిఆర్ఎస్ అధినేత కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.నిజంగా మీకు ప్రజలపై ప్రేమ ఉంటే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో అదికారం కట్టబెట్టే వారని అన్నారు. ప్రజలు ఇంకా బిఆర్ఎస్ మాటలు నమ్మే స్థితిలో లేరని ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సుఖంగా ఉన్నారని ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రసంగాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పి సి సి సభ్యులు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు, పి సి సి సభ్యులు జిల్లా ఓ.బి. సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, పెంద్ర అంజయ్య, గడ్డం వెంకటయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఎండ తీవ్రతకు గురికాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలి

**డాక్టర్ కాపమురలీకృష్ణ**

**వైరాసూర్యమేజర్ న్యూస్:**
వేసవి కాలంలో ఎండ తీవ్రతకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రముఖ వైద్యులు డాక్టర్ కాపామురలీకృష్ణ తెలియజేశారు. ఎండ తీవ్రంగా ఉన్న రోజుల్లో గొడుగు తప్పనిసరిగా వాడాలని వదులైన తెల్లని లేదా లేత రంగు కాటన్ నూలు వస్త్రాలు ధరించాలనితెలిపారు. నెత్తిపై టోపీ లేదా రుమాలు పెట్టుకోవాలని ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు నీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఉప్పు కలిగిన మజ్జిగ చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ నీరు ఓరల్ రిహైడ్రేషన్ ద్రావణం తాగవచ్చునని సూచించారు. వేసవికాలంలో వడదెబ్బ తగిలితే లక్షణాలు కూడా ఆయన వివరించారు తలనొప్పి తల తిరగటం తీవ్రమైన జ్వరం కలిగి ఉండటం మత్తు నిద్ర ఫీట్స్ పాక్షిక లేదా పూర్తి అపస్మార్క స్థితి ఉంటుందని తెలిపారు. వడదెబ్బ తగిలితే ప్రథమ చికిత్సగా వడదెబ్బ కు గురైన వారిని ముందుగా శీతల ప్రాంతానికి వెంటనే చేర్చాలని వడదెబ్బ గురైన వారిని చల్లని నీటితో ముంచిన తడి గుడ్డతో శరీరమంతా తుడుస్తూ ఉండాలని తెలిపారు శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల కంటే తక్కువ స్థాయి వచ్చేవరకు ఈ విధంగా తుడుస్తూ ఉండాలని మురలీకృష్ణ తెలిపారు. వడదెబ్బకు గురైన వారి ఆరోగ్య పరిస్థితులు ఆశించిన మార్పు లేనిచో శీతల వాతావరణంలో దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నికి



తరలించాలని తెలిపారు. వేసవి కాలంలో నీళ్లు ఎక్కువగా తీసుకోవాలని కూడా ప్రతి ఒక్కరికి సూచించారు.

## వేసవి కాలం దృష్ట్యా త్రాగు నీటి సరఫరా కు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
రానున్న రెండు నెలల పాటు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, పాఠశాలల మౌళిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్లతో



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నూతన కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉండాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగునీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీరథ ద్వారా అందుబాటులో ఉన్న వ్యవస్థను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆమె అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో, గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. మిషన్ భగీరథ వ్యవస్థ, స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామస్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు. అత్యవసర పరిస్థితులలో స్థానికంగా ఉన్న వ్యవసాయ మోటార్లను వినియోగించుకోవాలని సిఎస్ అధికారులకు సూచించారు.

పట్టణాలలో, గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి, వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలు తగ్గి పోతున్నాయని, పట్టణాలు, నగరాలు, గ్రామీణ ప్రాంతాలలో సైతం ట్యాంకర్లకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, ట్యాంకర్ బుక్ చేసిన వెంటనే సకాలంలో సరఫరా చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ లో తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు. రాబోయే 4 రోజుల్లో 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2203/- , సాధారణ రకం ధాన్యానికి 2183/- మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్టులను అప్రమత్తం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు ఏర్పాట్లు చేయాలని సిఎస్ అన్నారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సి.ఎం.ఆర్, రా రైస్ డెలివరీ పై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు.

జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను



ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు పాఠశాలలో మౌళిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియమించాలని, క్షేత్రస్థాయిలో మరోసారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కాగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎస్ అన్నారు. ప్రతి మండల స్థాయిలో పాఠశాల మౌళిక వసతుల కల్పన పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవో, పాఠశాల నిర్వహణ కమిటీ లో ఉన్న స్వశక్తి మహిళా సంఘాలతో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలకు పునఃప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సీఎస్ సూచించారు. ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వడ దెబ్బల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికే ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు నమోదు అవుతున్నాయని, ఏప్రిల్, మే నెలలో ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సిఎస్ తెలిపారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు. వడ గాల్పులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ గాల్పులు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఇరిగేషన్ సి.ఇ. విద్యాసాగర్, డిఆర్డిఓ సన్యాసయ్య, జడ్పి సి. ఇ.ఓ. వినోద్, ఎస్.ఇ.పి.ఆర్. చంద్రమౌళిశ్వరరావు, మిషనభగీరద ఎస్ఇ సాధాశివ కుమార్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మల, జిల్లా పౌర సర్పరాల అధికారి చందన్ కుమార్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లయ్స్ శ్రీలత, జిల్లా సహకార శాఖ అధికారి మురలీదర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ మాలతీ, జిల్లా విద్యా శాఖధికారి సోమశేఖర శర్మ, తదితర జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు

# గ్యాస్ వెహికిల్ – ప్యాసింజర్ ఆటో ఢీ

**ముగ్గురికి గాయాలు.. ఒకరికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమం.**
**108 లో ఆస్పత్రికి తరలింపు...**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ 1**
ఎదురెదురుగా వస్తున్న గ్యాస్ బండి– ప్యాసింజర్ ఆటో ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది.సోమవారం సింగరేణి మండల పరిధిలోని క్రాస్ రోడ్ సమీపంలో క్రాస్ రోడ్ నుంచి వెళ్తున్న గ్యాస్ బండి ఆసుపత్రికని కొత్తతండా నుండి ఖమ్మం ఆస్పత్రికి ముగ్గురు కుటుంబ సభ్యులతో వెళుతున్న ప్యాసింజర్ ఆటో ఢీ కొన్నాయి.ఈ ఘటనలో ఢీ కొట్టిన ఆటో బోల్తాపడగా అందులో ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులు అజ్మీర బీముడుకి తీవ్ర గాయాలు కాగా అతని కుమారుడైన ఆటో డ్రైవర్ నాగరాజు, తీవ్ర గాయాల పాలైన భీముడు భార్య మారోనికి గాయాలయ్యాయి. ప్రమాదాల్లో గ్యాస్ బండి ముందు బాగా నుజ్జు నుజ్జు కాగా ఆటో కూడా అద్దాలు పగిలి ధ్వసమైంది. వెంటనే గాయపడిన వారిని 108 వాహనంలో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.






## బి.సి కులాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**బి.జే.పి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
నగరంలోని 3టౌన్ పరిధి బోస్ సెంటర్ గ్రేయిన్ మార్కెట్ లో ఏర్పాటు చేసిన బీసీ కుల సంఘాల ఐక్య వేదిక ముఖ్య కార్యకర్తల జిల్లా సమావేశంలో భారతీయ జనత పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీసీ కుల సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల వెంకట నర్సయ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు రేఖ వెంకట సత్యనారాయణ యాదవ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకతి పాపారావు , రాష్ట్ర నాయకులు దొంతు జ్వాల నరసింహ రావు గౌడ్. మేకల నాగేంద్ర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితబంధు యూనిట్లు ఎక్కడా....?

**పెద్ద మొత్తంలో పక్కదారి పట్టిన దళితబంధు పథకం**

**పేరేపల్లిలో వెలుగు చూసిన అక్రమాలు**

**ఒక్కో యూనిట్ ఎనిమిది లక్షలకు అమ్ముకున్న వైనం**

**పథకంపై కొరవడిన అధికారుల పర్యవేక్షణ**

**అదునుగా భావించి అక్రమార్కుల హల్ చల్**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
దళిత బందు పథకంతో జీవితాలు బాగుపడతాయని దళితులు కలలు కన్నారు. కే. సి. . ఆర్ సర్కార్ ప్రవేశపెట్టిన పథకం పేదల ఇండ్లలో వెలుగులు నింపుతుందనుకుంటే ,అది పెద్దల పాలిట వరంలా మారి ఇండ్లలో దీపాలు కాకుండా ఎల్. ఈ. డి వెలుగులు నింపుతూ దళితబందు దగా పడింది. . దళిత బందు యూనిట్లు ఎక్కడా అంటూ ప్రజలు ప్రశ్నించుకునే స్థాయికి పథకాలు పక్కదారి పట్టాయంటే ఇట్టే అర్దం చేసుకోవచ్చు ఎంత అవినీతి జరిగిందో. వివరాల్లోకి వెళ్ళితే కారేపల్లి మండల పరిదిలోని పంచాయితీలు,పలు గ్రామాలలో గల దళితబందు లబ్దీ దారులను గుర్తించారు. ఇక్కడే అసలు తిరకాసు మొదలైందని, లబ్దీదారులుగా ఎంపికైన వారికి ప్రభుత్వం అందిచిన వాహనాలను పలువురు అమ్మేసుకుంటున్నారని గ్రామస్థులు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వం విధించిన నిబంధనలను పాతరేసిన లబ్దీదారులు, వాటిని ఇతరులకు అమ్ముకున్నా బాగోతం సింగరేణి మండలం పేరేపల్లిలో వెలుగుచూసింది. దళిత బంధు పథకలంలో మొదటిగా సింగరేణి మండలంలో 21 మంది లబ్ధిదారులు వివిధ రకాల వాహనాలు కొనుగోలు చేశారు. వీరిలో కొందరు ఆయా వాహనాలను నిత్యం నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. మరికొందరు వాహనాలను సగం ధరకే విక్రయించి సొమ్ముచేసుకుంటున్నారు. పేరేపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దళిత బంధు పథకంలో ట్రాక్టర్ తీసుకొని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందుకు చెందిన ఓ వ్యక్తికి ఎనిమిది లక్షలకు అమ్మి నట్టు సమాచారం. దళిత బంధు స్కిమ్ కింద వచ్చిన ట్రాక్టర్ ను అమ్మితే, అధికారుల నుండి ఇబ్బందులు ఎదురవుతాయని తలంచి,హైటెక్ రేంజ్ లో అధికారులు వస్తే చూపెట్టుటకు లీజ్ కి ఇచ్చినట్టు ఒక నోటు,అమ్మినట్టు మరోక నోట్ రాసుకున్నట్లు సమాచారం.

నిజానికి దళితబంధు వాహనాల రిజిస్ట్రేషన్లను ఐదు సంవత్సరాల పాటు ఇతరుల పేరిట మార్చడానికి వీలులేకుండా తెలంగాణ ప్రభుత్వం అప్పట్లో చర్యలు తీసుకుంది. ఆయా వాహనాలకు ప్రత్యేక కోడ్‌తో నంబర్లు కేటాయించింది. ఆయా కోడ్ ఉన్న వాహనాలను ఐదేండ్లపాటు ఇతరుల పేరు మీదకు మార్చడానికి వీలులేదు. కానీ, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత అధికారులు ఈ నిబంధనలను గాలి కొదిలేస్తున్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేయడం లేదు. దళిత బంధు పథకం కింద ఎంపికైన లబ్ధిదారుల సామాజిక,ఆర్థిక అభివృద్ధిని అధికారులు పరిశీలించడం లేదు. యూనిట్ మంజూరైన తరువాత ఎంతమేరకు ఆదాయం పొందుతున్నారు?వాహనాలతో రోజుకు ఎంత సంపాదిస్తున్నారు? తదితర వివరాలను ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో సమీకరించడం లేదు. దింతో లబ్ధిదారులు తమకు వచ్చిన వాహనాలను అడ్డదారుల్లో అమ్ముకుంటున్నారు.

**దళితబంధు యూనిట్లు ఎక్కడా. . . ?**

సింగరేణి మండల కేంద్రంలో దళితబందు ద్వారా వచ్చిన యూనిట్లు ఎక్కడికి పోయాయ్యో అధికారులే చెప్పాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. కొంతమంది లబ్ధిదారులు యూనిట్ లు అందుకున్నాక 15,20 రోజులకే అమ్ముకోవటం జరిగిందని. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు,మండల అధికారులు స్పందించి దళిత బంధు అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి,యూనిట్లను పక్కదారి పట్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## యస్.బి.ఐ.టి.లో ముగిసిన ఐడియాతాన్ వర్క్ షాప్



**ఖమ్మం సూర్య బ్యూరో**
ప్రస్తుతం చేసే ఆలోచనలే మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల లో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఐడియాతాన్ వర్క్ షాప్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రానున్న తరం పూర్తిగా మానవ మేధస్సు పైనే ఆధారమై ఉందని, వినూత్న ఆలోచనలు చేయనిదే భవిషత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. ఆర్.డి.ఐ.వో వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యకలాపాలకు విద్యార్థుల నుంచి అపూర్వ స్పందన వచ్చిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.. జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలకు కార్యరూపం ఇచ్చారని, వారి ఆలోచనలను ఎక్స్పో రూపంలో ఈ రోజు ప్రదర్శించారని వారు తెలిపారు. మొత్తంగా 47 కొత్త ఆలోచనలను ప్రదర్శింగా, ప్రతిభ కనబరచిన విజేతలకు బహుమతులు అందించినట్లు వారు తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి వర్క్ షాప్ లు ఉపయోగపడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా.. జి. రాజ్కుమార్ తెలిపారు. ఈ వర్క్ షాప్కు కొనసాగింపుగా త్వరలో హేక్ థన్ రూపంలో ఈ ఆలోచనలకు ఒక రూపం కల్పిస్తామని వారు తెలిపారు. ఎంపిక చేసిన విద్యార్థులకు అప్రెంటిస్ శిక్షణను ఇచ్చి జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఐవో సి.ఈ.ఒ. ఎస్. కార్తిక్, ఎన్. శ్రీకాంత్ వారి సిబ్బందితో పాటుగా కళాశాల యిన్నోవేషన్ సెల్ ఇన్ చార్జిలు డా..యన్. శ్రీనివాసరావు, డా.. స్ఫూర్తి, డా.. మెర్లిన్ లిండా, డా.. సుధీర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.. కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా.. ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా.. జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

## వనదేవత గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి తుమ్మల



ఖమ్మం ( సూర్య బ్యూరో): వనదేవత గుబ్బల మంగమ్మ తల్లిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన నేరెళ్ళ శ్రీనివాస్‌ను సన్మానించిన తాండ్ర వినోద్ రావు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నేరెళ్ల శ్రీనివాస్ ను భారతీయ జనత పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు



# సింగరేణిలో పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి

**- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణిలో నిర్వహించబోయే ఇంటర్నల్, ఎక్స్టర్నల్ పరీక్షలు పారదర్శకంగా ఉండాలని ఎస్ఓటు డైరెక్టర్ (పా) వరప్రసాద్‌కి సిఐటియు బృందం సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో విడుదల చేసిన నోటిఫికేషన్లు, పరీక్షలు నిర్వహించే విధానం సింగరేణిసంస్థ ప్రతిష్టను భ్రష్టు పట్టించే విధంగా జరిగిందని పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక ఇంటర్నల్, ఎక్స్టర్నల్ ఖాళీలను ప్రకటించంతో యువత హర్షించారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి యాజమాన్యంకు కొన్ని సూచనలు వినతి పత్రంలో తెలియజేశారు. జూనియర్ అసిస్టెంట్, ఫిట్టర్, ఎలక్ట్రిషన్స్ తదితర పరీక్షలు రాయబోయే ఇంటర్నెట్ అభ్యర్థులు ఎక్కువ శాతం తెలుగు మీడియం చదువుకున్న వారిని అందుకని సింగరేణి యాజమాన్యం వీరిని అర్థం చేసుకొని పరీక్ష పేపర్ ఇంగ్లీష్, తెలుగు మీడియంలో లాంగ్వేజి ప్రాబ్లం రాకుండా ఉండాలన్నారు. కొన్ని సంవత్సరాల తరబడి సింగరేణిలో పనిచేస్తున్న వారు అందుకని క్వశ్చన్ పేపర్ కూడా ఈజీగా ఉండాలని కోరారు. సింగరేణిలో అపాయింట్మెంట్ అయి చదువుకున్న వారిని నో–అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేదని నేపంతో అభ్యర్థులకు హాల్ టికెట్ ఇష్యూ చేయకుండా ఉండకూడదని అభ్యంతరాలు లేకుండా చూడాలని కోరారు. ఎక్స్టర్నల్ వేకెన్సీ పోస్టలలో కూడా ఎక్స్టర్నల్ కోట ఇంటర్నల్ కోట ఉండాలని సూచించారు. సింగరేణిలో ఈ మధ్యకాలంలో డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ పై చదువుకున్న బీటెక్, ఎంటెక్ యువకులు ఎక్కువగా వచ్చారని ఎగ్జిక్యూటివ్ పోస్టులకు మినిమం సర్వీస్ అడగలేదని కానీ నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు మినిమం సర్వీస్ అడగడం న్యాయం కాదన్నారు. అదేవిధంగా సింగరేణి నిర్వహించే పరీక్షలకు ముందుగా మోడల్ క్వశ్చన్ పేపర్స్ కూడా అందుబాటులో ఉంచాలని తెలిపారు. పరీక్షల అనంతరం అభ్యర్థులకు ఆన్సర్‌కీ పాయింట్ షీట్ కూడా బహిర్గతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా అధ్యక్ష కార్యదర్శులు జి.రాజారావు, విజయగిరి శ్రీనివాస్, వై.వెంకటేశ్వరరావు, కే.సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు, అధికారుల సమిష్టి కృషితో అధికోత్పత్తి

**– కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపిన జీఎం**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – 2023–24 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణాలో లక్ష్యా న్ని అధిగమించి అధికోత్పత్తి సాధించిన కార్మిక వర్గానికి, సూపర్వైజర్లకు, అధికారులకు కొత్తగూడెం ఏరియా జీఎమ్, యూనియన్ కొత్తగూడెం ఏరియా బ్రాంచి కార్యదర్శి వి.మల్లిఖార్జునరావు శుభాకాక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్చేసి కార్మికులనుద్దేశించి జి.ఎమ్, మల్లిఖార్జురావు మాట్లాడుతూ కార్మికులు అధికారులు సమైఖ్యంగా నిబద్ధతతో పనిచేసి సాధించిన విజయమని, భవిష్యతలో కూడా ఇలాగే పనిచేసి లక్ష్యసాధనకు కృషిచేయాలని వారు కోరారు. అలాగే కార్మికులకు బహుమతులు ఇవ్వాలని జి.ఎమ్ కి యూనియన్ నాయకులు మెమోరాండం ఇవ్వగా అందుకు సానుకూలంగా స్పందించిన జి.ఎమ్ అందుకు శాయశక్తులా కృషిచేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వీరస్వామి. కేజిఎం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జునరావు. యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రాములు, జాయింట్ కార్యదర్శి జె.గట్టయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, ట్రెజరర్ శ్రీనివాస్, పివికె 5 పిట్ కార్యదర్శి, హుమాయూన్, మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జి, టి.శేషగిరిరావు, గుమ్మడి వీరయ్య, జిఎమ్ ఆఫీస్ ఆర్గనైజన్ సత్యనారాయణ, పిట్ కార్యదర్శి సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్‌లో పెట్రోల్ బంక్ ఏర్పాటు

**– ఆర్‌టీసి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి.**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల కేంద్రంలోని బస్టాండ్ వరణంలో త్వరలోనే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నామని సత్తుపల్లి ఆర్ టీ సి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక బస్టాండ్ ను పెట్రోల్ బంక్ ఏర్పాటకు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పలు రాజకీయ, గ్రామ పెద్దలతో ఆమె మాట్లాడారు. పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని స్థానిక గ్రామపంచాయతీ అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉంది అని అన్నారు ఈ క్రమంలోనే గ్రామపంచాయతీ అనుమతి కొరకు గ్రామ పెద్దలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ దిశలోనే సత్తుపల్లి నుండి వెళ్లే బస్సులన్నీ దమ్మపేట బస్టాండ్ లోనికి వచ్చి వెళ్లాలని స్థానికులు డిఎం ను కోరగా ఎన్నికల కోడ్ అనంతరం బస్సులను దమ్మపేటకు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. అంతేకాకుండా గతంలో విజయవాడ బస్సు దమ్మపేట బస్టాండ్ వద్దకు వచ్చి వెళ్ళలేదని కరోనాకాలంలో బస్సును తొలగించారని మరలా విజయవాడ బస్సును దమ్మపేటకు వచ్చేలా పునరుద్ధించాలని స్థానికులు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిన్న శెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, అత్తులూరి వెంకట రామారావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలీ పాషా, పానకాల సత్యనారాయణ,రొయ్యల కుమార్, పసుమర్తి చిన్నబాబు, చిన్న శెట్టి గోపి, ఆర్టీసీ అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో మోసపోయినరైతుల పంటలను పరిశీలించిన అధికారులు.



ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులు అనే శీర్షికతో ఆదివారం దినపత్రికలో వచ్చిన వార్తకు సోమవారం అధికారులు స్పందించి పంటలను పరిశీలించారు. వసుధ వన్ సిక్స్ వన్ ఆడ మగ మొక్కజొన్న విత్తనాలతో పంటలు సాగుచేసిన రైతులకు దిగుబడి రాక చేను ఎదగక ఎకరానికి రూ 30 నుంచి రూ 40 వేలు పెట్టుబడి పెట్టి పూర్తిగా నష్టపోయామని అధికారుల ముందు రైతులు తమ గోడును వెల్లుబుచ్చారు. నష్టపోయిన మాకు నష్టపరిహారం అందించాలని వసుధ 161 కంపెనీ యాజమాన్యంతో తమకు నష్టపరిహారం అందింలా అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు. కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మోకాళ్ళ శేకర్ నకిలీ విత్తనాలు ఇచ్చిన సదర్ కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ వంశీ, , మండల కిసాన్ సెల్ అధ్యక్షులు మోకాళ్ళ శేఖర్, రైతులు కొమ్మ శ్రీను, నాతి దుర్గేష్, పరమ రమేష్ బట్టు సురేష్ గుండెబోయిన రామకృష్ణ పాల్గొన్నారు.



## బిఎస్పీ నుండి ప్రజాపంథా మాస్‌లైన్ పార్టీలో చేరిక



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–బిఎస్పీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పొదిలి వెంకటేశు, కేశిబోయిన శివాల నాయకత్వం లో ఆరు కుటుంబాలు సోమవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీలో చేరారు. స్థానిక ప్రజాపంథా కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పేద ప్రజల కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. అంతిమంగా ఈ దేశంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం చేయడానికి కృషి చేస్తుందని ఈ కృషిలో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ముందుగా పొదిలి వెంకటేష్ కు పార్టీ జిల్లా కార్యదర్శి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అమర్లపూడి రాము, పార్టీ జిల్లా నాయకులు కంగాల కన్నయ్య, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడిలా రోడ్డుపక్కన టిఫిన్ చేసిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) –అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సామాన్యుడిలా రోడ్డు పక్కన టిఫిన్ చేశారు. ఎమ్మెల్యే జారె సోమవారం వినన్నపేటలో జరిగే ఓ వివాహానికి వెళుతూ బుగ్గపాడు మార్గమధ్యలో రోడ్డు పక్కన బండి హెూటల్ వద్ద ఆగి టిఫిన్ చేశారు. నేను ఎమ్మెల్యే అనే అహం లేకుండా సాధారణ వ్యక్తిలా తింటూ అక్కడ ప్రజల్ని అభిమానులని ఆప్యాయంగా పలకరిస్తూ ఆలింగనం చేసుకోవడంలో మీకు మీరే సాటి అంటూ పలువురు అంటున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి ప్రమోద్, సూరనేని ఫణి, శ్రీకాంత్, మధుర నవీన్, బాబి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లింలకు ఎంతో పవిత్రమైనవి రంజాన్ ఉపవాస దీక్షలు



**–డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ముస్లింలకు ఎంతో పవిత్రమైనవని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధి పాత పాల్వంచలోని మక్కా మజీద్ లో ఆదివారం జరిగిన ఇఫ్తార్ విందులో కొత్వాల అతిధిగా పాల్గొని, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ముస్లిం, హిందూ, క్రైస్తవ మతాలవారందరూ కులమతాలకతీతంగా సోదర భావంతో మెలగాలని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికై అనేక సంక్షేమ ఫలాలు అందించనుందని తెలిపారు. ఇఫ్తార్ విందుకు మజీదుకు వచ్చిన కొత్వాల తోపాటు మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య ను మజీద్ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కంభంపాటి కృష్ణారావు (చిన్న పండు), మజీద్ కమిటీ నాయకులు సయ్యద్ యాకూబ్, మహ్మద్ ఖుర్షిద్, మహ్మద్ నసీర్, షేక్ రెహమాన్, సయ్యద్ కరీమ్, సయ్యద్ నజీర్, అబ్దుల్ జలీల్, కాంగ్రెస్ నాయకులు గండు భరత్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

**– పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**




పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, మద్దతు ధర పొందాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిరపాక సీఈవో సునీల్ తెలిపారు. ఉమ్మడి పినపాక మండలం పీఏసీఎస్ పరిధిలో బయ్యారం, జానంపేట, గోపాలరావుపేట, దుగినేపల్లి,కరకగూడెం మండల పరిధిలోని మోతే,చిరమల్లలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుల అవసరాల దృష్ట్యా ఉమ్మడి పినపాక వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని, తాలు లేకుండా తూర్పార పట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు. కొనుగోలు దారులు, రైతులు సమన్వయంతో వ్యవహరించి ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ఏర్పాటుతో నేరస్తులకు చెక్

**–భద్రాచలం అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పారితోస్ పంకజ్**




భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)– సీసీ కెమెరాలతో నేరస్తులకు చెక్ పెట్టడానికి అవకాశం ఉందని పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని భద్రాచలం ఏ ఎస్ పి పారితోష్ పంకజ్ పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. అందుకు భద్రాచలం పట్టణ ట్రాఫిక్ ఎస్ ఐ మధు ప్రసాద్ సీసీ కెమెరాల ఏర్పాటు అవస్యకతపై పట్టణంలో అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. అందుకు స్పందించిన ఆటో యూనియన్ నాయకులు, ఇండస్ట్రియల్ యూనియన్ నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 32 సీసీ కెమెరాలకు సహకారం అందించడంతో పట్టణంలో 32 సీసీ కెమెరాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు నూతన సీసీ కెమెరాలను ఏఎస్పి పరిశీలించి అనంతరం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఆటో యూనియన్ నాయకులను, ఇండస్ట్రియల్ యూనియన్ నాయకులను అభినందించారు. అనంతరం ఏ ఎస్ పి పారితోస్ పంకజ్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రముఖులు, వ్యాపారస్తులు, తదితరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇది తాత్కాలికం కాకుండ ఈ కార్యక్రమం అనేది ఒక నిరంతర ప్రక్రియ గా ఉంటుందని తెలిపారు. ప్రజలను చైతన్యపరిచి సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాదను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మధు ఎస్ఐ మధు ప్రసాద్, ఎస్ఐ పీ.వీ.యన్.రావు, ఎస్ ఐ విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# జ్వరం లక్షణాలు కనిపిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించండి



**– డాక్టర్ దుర్గా భవాని**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– జ్వరం లక్షణాలు కనిపిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల జ్వర పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారిణి డాక్టర్ దుర్గాభవాని తెలియజేశారు. సోమవారం పినపాక మండలం చింతల బయ్యారం గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వర పీడితులకు రక్త పూతలను సేకరించి చిరు వ్యాధులకు మందులను అందజేశారు. అలాగే పరిసరాల పరిశుభ్రత గురించి వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్రామస్థులకు వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రి లో చేయించుకున్న టెస్టులలో డెంగ్యూ కేసులు వచ్చాయని సమాచారం రావడంతో ఇంటింటి జర సర్వే చేశామని తెలియజేశారు. చింతల బయ్యారంలో 53 గృహాలను సందర్శించి 126 మంది మందిని పరీక్షించి 31 మంది నుండి రక్త పరీక్షలు నిర్వహించామని తెలిపారు. గ్రామంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్ హెచ్పి. సుష్మ, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బీసీ బందు లబ్ధిదారులు ఏర్పాటు చేసిన యూనిట్లు పరిశీలన చేస్తున్న అధికారులు

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – గత ప్రభుత్వాల్లో బీసీ బంధు పొందిన లబ్ధిదారుడు ప్రారంభించిన వ్యాపారాలను పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు పరిశీలించారు. సోమవారం పినపాక మండలంలో సీతంపేట, పాతరెడ్డిపాలెం, ఉప్పాక, జానంపేట గ్రామాల్లో బీసీ బందు పొందిన లబ్ధిదారుల యూనిట్లను పరిశీలించారు. లబ్ధి పొంది యూనిట్లను ప్రారంభించిన వారి నుండి రికవరీ సైతం చేస్తామని తెలియజేశారు. బీసీ బందు పొందిన లబ్ధిదారులు యూనిట్ల ప్రకారం వ్యాపారాల ప్రారంభించారా లేదా అనే విషయాన్ని పూర్తిస్థాయిలో పరిశీలన చేస్తున్నామని తెలిపారు. ఆయన వెంట స్థానిక సెక్రటరీలు పాల్గొన్నారు.



# త్రాగునీటి సమస్యపై గ్రామాల్లో పర్యటించిన అదనపు కలెక్టర్ విద్యాచందన

పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్) – మండలపరిదిలోని ఉలవనూరు, గంగాదేవిపల్లి గ్రామాలలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యాచందన త్రాగునీటి సమస్యపై సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్పంపు, గ్రామాల్లో ఉన్న బోర్లు, నీటి నల్లాల నుండి మంచినీరు ఎలా వస్తుంది పరిశీలించడంతో పాటు గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సోలార్పంపు రిపేరుకు అంచనాలు తయారు చేయించి కలెక్టర్ అనుమతికి పంపించి వీలైనంత త్వరగా రిపేర్ చేపిస్తామని తెలియజేశారు. ఈలోపు గ్రామంలో ఎటువంటి నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఉలవనూరు గ్రామపంచాయతీలో గల ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కరరెడ్డి, ఎంపీఓ నారాయణ, మిషన్భగీరథ ఏఈ నీలావతి, గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా చెరుకుపల్లి నాగేశ్వరరావ నియామకం



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం గుదిమల్ల గ్రామానికి చెందిన చెరుకుపల్లి నాగేశ్వరరావు నియమితు లయ్యారు. ఆది వారం ఖమ్మం జిల్లా కార్యా లయంలో జరిగిన సమావే శంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ మందా నియామకం చేశారు. నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా బహుజన విద్యార్థి ఉద్యమం తో పాటు బహుజన్ సమాజ్ పార్టీలో గ్రామ మండల అసెంబ్లీ స్థాయి నుండి పనిచేస్తున్న నాకు గుర్తింపునిచ్చి జిల్లా అధ్యక్షులుగా నియామకం చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వ హిస్తూ ఖమ్మం జిల్లాలో పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

## బహుజన్ సమాజ్ పార్టీ ఈసీ మెంబర్ పల్లె పొంగు రాజశేఖర్ నియామకం

ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-



బహుజన్ సమాజ్ పార్టీ ఈసీ మెంబర్ గా ముదిగొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి పల్లె పొంగు రాజశేఖర్ నియమితులయ్యారు.ఆదివారం ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన సమా వేశంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ మందా నియామకం చేశారు.పల్లె పొం గు రాజశేఖర్ మాట్లాడుతూ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఖమ్మం జిల్లాలో పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.రాబోయే పాం ్లమెంటు ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ విజయమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ కి,జిల్లా అధ్య క్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు,రాష్ట ప్రధాన కార్యదర్శి బి. ఉపేంద్ర సాహుకి, ఖమ్మం ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజుకి , మధిర అసెంబ్లీ ఇంచార్జ్ పల్లెపొంగు విజయ్ కుమార్ కి , మధిర అసెంబ్లీ అధ్యక్షులు దారెల్లి రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కాంగ్రెస్ నేతటోనీ చొరవతో రోడ్డు గుంతల పూడ్చివేత..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 1 ) మండలంలోని సినిమా హాల్ సెంటర్, అంబేద్కర్ సెంటర్లలో త్రాగునీరు లికేజీ రిపేరు కోసం తీసిన గుంతలను కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ)చొరవతో సోమవారం పూడ్చి వేశారు.త్రాగునీటి పైపుల లీకేజీని సరిచేసిన సిబ్బంది రోడ్డు మధ్యలో గంతలలో మట్టిని ఎత్తుగా పోయటంతో రాత్రి సమయాల్లో వాహనాల రాక పోకలను ఇబ్బందిగా తయారైంది. దీనిని ఎస్సీ సెల్ అధ్యక్షులు టోనీ అధికారులతో మాట్లాడి గుంతల వద్ద సిమెంట్ కాంక్రీట్ చేయించి ఇబ్బందులను తొలగించారు.

# బీజేపీ ధరల తగ్గింపు జిమ్మిక్కు ఎన్నికల కోసమే..

### -పోడు భూముల పోరాటాల స్ఫూర్తికర్త మాలోత్ నాను..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 1)ఎన్నికల సమయంలో బీజేపీ ధరల తగ్గింపు జిమ్మికు ఆడుతుందని సీపీఎం మండల కార్యదర్శ కే.నరేంద్ర విమర్శించారు. కారేపల్లి మండలం చీమలపాడులో సీపీఎం నాయకులు పోడు పోరాట స్ఫూర్తికర్త మాలోత్ నాను 46వ వర్ధంతి సోమవారం జరిగింది. ఈసందర్భంగా యనమగండ్ల రవి అధ్యక్షతన జరిగిన సభలో కే.నరేంద్ర మాట్లాడుతూ బీజేపీ పదేండ్ల పాలన కాలంలో గ్యాస్, డిజిల్, పెట్రోల్ ధరలను విపరీతంగా పెంచి ఎన్నికల సమయంలో మాత్రం కంటితుడుపుగా ధరలు తగ్గించి జిమ్మకులకు పాల్పడుతుందన్నారు. భారతరాజ్యాంగం లౌకిక, ప్రజాస్వామ్య పునాదులపై ఆధాపడిరదని,దానిని మార్చి మతతత్వ దేశంగా మార్చటానికి బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు.బీజేపీ పాలనలో ప్రజాసంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టి పేదలను దివాళా స్థితికి తీసుకవచ్చారన్నారు. విభిన్న సంస్కృతులు ,మతాలు, కులాలు ఉన్న భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విశాల దృక్పథం తో అలోచించే కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపించాలని కోరారు. పేదలు పడు తున్న కష్టాలపై పోరాడి వాటి నుండి విముక్తి కల్గించేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. చీమలపాడు ప్రాంతంలో పోడు పోరాటాల రూపశిల్పి మాలోత్ నాను అని కొనియాడారు. మాలోత్ నాను ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు, నేటి తరం కొనసా గించటం మూలంగానే గిరిజనులకు పోడు పట్టాలు సాధించుకున్నారని గుర్తుచేశారు. నానునాయక్ స్ఫూర్తితో పోరాటాలకు పదును పెడదామన్నారు. ఈ సభలో నాయకులు వజ్జా మారావు, వల్లబోయిన కొండలరావు,రేమల్లె వీరస్వామి, అజ్మీర శోభన్,ఎరిపోతు భద్రయ్య,మన్నెం బ్రహ్మయ్య, పోతురాజు చందర్‌రావు, రాచబంటి పుల్లయ్య,మాలోత హనుమా, ఎర్రిపోతు నాగయ్య,మాలోతు రమేష్, భూక్యా శీను పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ మాసం పుణ్యాల మాసం

### - విజేత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు రంజాన్ కీట్స్ పంపిణీ

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)



బీబీ పవిత్ర రంజాన్ మాసం ఎంతో పుణ్యాల మాసమని విజేత ఫౌండేషన్ అధినేత్రి, ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత అన్నారు.పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కేంద్రంలో అర్హులైన 65 మంది నిరుపేద ముస్లింలకు విజేత ఫౌండేషన్ అధినేత్రి ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణాధికారి వేల్పుల విజేత ఆధ్వర్యంలో రంజాన్ కీట్స్ పంపిణీ చేశారు.. ఈసందర్భంగా వేల్పుల విజేత మాట్లాడుతూ... రంజాన్ మాసంలో జకాత్, ఫిత్రా రూపంలో దానధర్మాలు చేసే ప్రత్యేక మాసమని... అందుకే ఈ రంజాన్ మాసాన్ని ఈద్-ఉల్-ఫితర్ అంటారని ఆమె అన్నారు.. నిరుపేద ముస్లింలకు రంజాన్ పర్వదినోత్సవం రోజున సేమియా, భోజన సదుపాయాలకు సంబంధించిన నిత్యావసరాల వస్తువులతో పాటు బియ్యం, సేమియా, డ్రై ఫ్రూట్స్. పంచదార, ఆనియన్స్ డాల్డా, రిఫైండ్ ఆయిల్, వెయ్యి రూపాయల విలువ గల ఒక్కో కిట్ పండుగ సామాగ్రిని 65 మంది నిరుపేద ముస్లిం మహిళలకు అందించడం తన అదృష్టంగా భావిస్తున్నారని ఆమె అన్నారు ఇకనుంచి ప్రతి రంజాన్ పర్వ దినోత్సవం రోజున నిరుపేద ముస్లింలకు తనవంతుగా ఆర్థిక సహాయ సహకారాలు ఈపండుగ రూపంలో అందిస్తానని ఆమె అన్నారు.. ఈ కార్యక్రమ%శీ%లో తనను భాగస్వామ్యం చేసిన జర్నలిస్ట్ జానీపాషాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.. అనంతరం కిట్స్ అందుకున్న నిరుపేద ముస్లిం మహిళలు వేల్పుల విజేతకు ధన్యవాదాలు తెలిపారు.

# డాక్టర్ తోటకూరి అంజమ్మకు ఘన సన్మానం







సూర్య ఖమ్మం రూరల్ మేజర్ న్యూస్...

గౌరవ డాక్టరేట్ అవార్డ్ గ్రహీత తోటకూరి అంజమ్మ ను ఘన సన్మానం చేశారు . సోమవారం సాయి గణేష్ నగర్ లోని మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కార్యాలయంలో సన్మానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జాతీయ చైర్పర్సన్ డాక్టర్ చలమాల హైమావతి మాట్లాడుతూ సామాజిక సేవలో తోటకూర అంజమ్మ పాత్ర ప్రశంసనీయమన్నారు. సేవలు మన ముందు కొనసాగించాలని అనంతరం సాయి గణేష్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో అంజమ్మను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పోట్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బైరెడ్డి నరేందర్ రెడ్డి, కోశాధికారి గంధసిరి రమేష్, మద్దిరాల ప్రసాద్, పుల్లారావు, జోగారావు, వినోద, నాగమణి, మాధవి, రుక్మిణి, దుర్గా, ఎస్ శ్రీనివాస్ గౌడ్, కృష్ణయ్య, జీవశాస్త్ర ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు పెసర ప్రభాకర్ రెడ్డి, పంజాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో కామేపల్లి గీతాంజలి విద్యాలయం ప్రభంజనం



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

నవోదయ 2023 -24 ఫలితాల్లో కామేపల్లి గీతాంజలి విద్యాలయం నుండి జస్వంత్ కు సీటు లభించిందని పాఠశాల కరస్పాండెంట్ ఏ దయానంద ఒక ప్రకటనలో తెలిపారు. జస్వంత్ కు సీటు రావడం పట్ల కామేపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## మట్టిలో మాణిక్యం



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (1) పట్టణంలో గల లిటిల్ ఫ్లవర్ పాటశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని మేక సిరి చందన సి ఈ ఓ పరీక్ష వ్రాసి తెలంగాణ రాష్ట్రంలోనే అతి ముఖ్యమైన ప్రసిద్ది చెందిన గౌలిదొడ్డి కళాశాల యందు యం పీ సీ గ్రూపులో సీటు సాధించిన శుభ తరుణంలో కల్లూరు లిటిల్ ఫ్లవర్ పాటశాల, వారి యాజమాన్యం సిరి చందనకు స్వీట్ ఆమె నోరు తీపి చేసి సిరి కి వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా సకాలంలో విడుదల చేయాలని అధికారులకు వినతి పత్రము



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం నగరంలోని కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సరఫరా లో గత నెల రోజులుగా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న తాగునీరు దొరకక తీవ్ర అవస్థలు పడుతున్న పేదరికం సమస్యలు తెలుసుకుని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగినది అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ గత నెల రోజులుగా తాగునీరు సరఫరా లో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మంచినీరు సరఫరా ఉదయం వస్తుందో మధ్యాహ్నం వస్తుందో రాస్తున్నదో తెలియక కళ్ళు కాయలు కాస్తున్నాయని ఎదురుచూసిన రోజు మంచి నీరు రాదని సమయపాల లేకుండా రాత్రి 11 గంటలకు మంచినీళ్లు సరఫరా చేస్తున్నారని నిద్రించే సమయంలో నీటి సరఫరా చేయుట వలన మహిళలు అనేక ఇబ్బంది గురుగుచున్నారని తక్షణమే మంచినీటి సరఫరాని సకాలంలో విడుదల చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని అధికారులు డిమాండ్ డిమాండ్ చేయటం జరిగినది మంచినీటి సరఫరా లో పాలకులు అధికారులు విఫలం చెందాలని మంచినీటి సరఫరా సకాలంలో విడుదల చేయాలని అధికారులను డిమాండ్ చేయడం జరిగినది . ఈ వినతి పత్రము కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వేల్పుల సుధాకర్ , బీసీ సెల్ జిల్లా కన్వీనర్ దాసరి మధుసూదన్ రావు , అధికార ప్రతి ధనియాకుల వెంకన్న నారాయణ యాదవ్ , పట్టణ ప్రధాన కార్యదర్శి మహేందర్ సింగ్ , దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లేల నాగరాజు , టూ టౌన్ ఉపాధ్యక్షులు రవి గౌడు , శ్రీ వెంకట టూ టౌన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , కొప్పుల లక్ష్మీనరసింహం తదితరులు డిప్యూటీ కమిషన్ సంపత్ కుమార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగినది.

# మృత్యువు ముందు పేదరికం ఓడింది

- చికిత్స పొందుతూ మోదుగు శ్రీను (36) మృతి
- తండ్రిని కోల్పోయిన చిన్నారులు
- భర్త మరణంతో దిక్కుతోచని స్థితిలో రత్నకుమారి
- గ్రామంలో విషాద చాయలు





కల్లూర సూర్య మేజర్ న్యూస్ :

మృత్యువు ముందు పేదరికం ఓడింది.రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబం ఇంటి పెద్దను కోల్పోయింది.తండ్రి ప్రేమకు ఇద్దరు చిన్నారులు దూరమయ్యారు.- వివరాలు ఇలా ఉన్నాయి : మండల పరిధి తాళ్ళూరు వెంకటాపురం గ్రామానికి చెందిన మోదుగు శ్రీను (36) ట్రాక్టర్ డ్రైవర్ గా జీవనం సాగిస్తూ , కుటుంబాన్ని పోషిస్తున్నాడు.ఇతనికి భార్య రత్నకుమారి,కూతుర్లు దివ్యజ్యోతి, ధీస్మజ్యోతిలు ఉన్నారు. తాను కాయ,కష్టం చేసి బార్య బిడ్డలను ఉన్నతంగా చూసుకుంటాడని , కుటుంబ సభ్యులు తెలిపారు.సౌమ్యుడు,వివాదరహితుడిగా పేరున్న శ్రీను గ్రామంలో అందరితో కలుపు గోలుగా ఉంటూ, నవ్వుతూ,నవ్విస్తూ కలిసి,మెలసి ఉండేవాడని, వారు తెలిపారు. గత రెండు రోజులు క్రితం తీవ్ర అనారోగ్యానికి గురైన శ్రీను ని కల్లూరులోని ఓ ఆ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకు వెళ్ళగా, అక్కడ వైద్యులు హుటా హుటినా, ఖమ్మం తీసుకు వెళ్ళాలని , అక్కడ వైద్యులు తెలిపారని, శ్రీను కు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించగా అక్కడి వైద్యులు మెదడులో రక్తం గడ్డ కట్టిందని, వైద్యానికి లక్షలలో ఖర్చువుతుందని, వారు తెలపారని,రెక్కాడితే డొక్కాడని కుటుంబం కావటం,ఇంటి దిక్కైన పెద్దే ఆసుపత్రిలో ఉండటంతో భార్య రత్నకుమారి కి అంత డబ్బు సర్దటం వీలు పడలేదు,భర్తను బ్రతికించుకోవాలనే తపనతో ఎన్నో ప్రయత్నాలు చేస్తుండగానే, శ్రీను ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, సోమవారం ఉదయం మృతిచెందాడు.శ్రీను మరణ వార్తతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.ఇద్దరు చిన్నారులకు, తండ్రి దూరమవ్వటంతో వారి కలలు కలలుగానే మిగిలిపోయాయి.పెద్ద పాప ఇంటర్ మీడియట్ చదువుతుండగా,చిన్నపాప 9 వ ,తరగతి చదువుతుంది.

# ఫైనల్ డెసిషన్ మీదే

- మీ అనుమతి లేకుండా ఏ పని చెయ్యం
- మీ సంతోషంలో తోడు లేకున్నా ...కష్టం వచ్చినప్పుడు మీ పక్కనే ఉంటాం
-సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో జలగం, తుమ్మలల కృషి చెరిగిపోనిది
-మీ గెలుపుకు కార్యకర్తల పని చేస్తాం
- మండల స్థాయి సమావేశంలో ఎం..ఎల్.ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులను మీరే నిర్ణయించుకోవాలని ఫైనల్ డెసిషన్ మీదేనని తెలియజేశారు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. సోమవారం స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ పరిధిలో గల సత్తుపల్లి, వేంసూరు మండలాల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా.రాగామయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి వారు మాట్లాడారు. తెలుగుదేశం సిపిఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ గెలుపుకు కృషి చేశారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి జలగం వెంగళరావు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల కృషి ఎన్నటికీ మర్చిపోలేనిదని కొనియాడారు. గత మూడు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ధన, ప్రజాబలం మధ్య జరిగాయని, ప్రజా బలమే జండా ఎగరవేసిందన్నారు. ఆనాడు 42 సంవత్సరాలు పార్టీలో కొనసాగి, పదవులు పొందిన వ్యక్తి పార్టీని విడిపోయారని గుర్తు చేశారు. కష్టాలలో ఉన్నప్పుడు వదిలి వెళ్ళినవారు గొప్పవారా, కష్టాల్లో ఉన్నప్పుడు అక్కున చేర్చుకున్న వారు గొప్పవారా అన్నది ప్రజలకు తెలుసన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు తెలియకుండా ఏ ఒక్కరిని పార్టీలో చేర్చుకోరని గంటాపదంగా తెలియజేశారు. మా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉండటమే కాకుండా, త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో వారి గెలుపు కోసం ఓ కార్యకర్తల పనిచేసి గెలిపిస్తామని, మా గెలుపులో ఆనందం కంటే ,మీరు గెలిస్తేనే మాకు ఆనందమని తెలిపారు. గ్రామ కమిటీలలో మా ప్రమేయం ఉండదని, మీరు నిర్ణయించిన వ్యక్తినే తాము ఆమోదిస్తామన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థికి సత్తుపల్లి నియోజకవర్గం నుంచి 50 వేల మెజార్టీ సాధించే దిశగా ప్రతి ఒక్కరం కలిసి పని చేద్దామని, గ్రూపులు లేకుండా, అందరం ఏకతాటిపై ఉందామని కోరారు. మీ వెనుక మేమున్నామని, మా వెనుక ముగ్గురు మంత్రులు ఉన్నారని మీ సంతోషంలో కలసి రాకున్నా, మీ కష్టంలో తోడుగా ఉంటామన్నారు. 24 గంటలు మా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని ఎప్పుడైనా రావచ్చని సూచించారు. మహిళా ఎమ్మెల్యేగా గెలిచి ఎం చేస్తుందని ఆనాడు ఎద్దేవా చేసిన వారి నోళ్ళని, వంద రోజులలో 100 కోట్ల అభివృద్ధి నిధులు తెచ్చి వాళ్ల నోళ్లు మూయించామన్నారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనకి మీ గ్రామాలకు వచ్చినప్పుడు అంగు ఆర్భాటాలు వద్దని, నిరాడంబరంగా పనులు చేద్దామని తమకు సహకరించాలని కోరారు. గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరిని కలుపుకు పోదామని గ్రూపులు లేని గ్రామాలను తయారు చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వేంసూరు, సత్తుపల్లి మండలాల కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో...

# అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న బోనకల్ క్రీడాకారులు

## -బోనకల్ నుంచి 300 మంది క్రీడాకారులు రాణింపు

## -ప్రతిరోజు క్రీడాకారులకు శిక్షణ: కోచ్ అమరేసి లింగయ్య







**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో బోనకల్లు క్రీడాకారులు రాణిస్తున్నారు. కేవలం బోనకల్ మండలం నుంచి 300 మంది బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను కోచ్ అమరేసి లింగయ్య తయారు చేశారు. తెలంగాణ రాష్ట్రం అంటే బోనకల్, బోనకల్ అంటే బాల్ బ్యాట్మెంటన్ కు మారుపేరుగా నిలిచింది. ఈ 300 మంది క్రీడాకారులు గిరిజన, బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు కావటం విశేషం. పాశ్చాత్య క్రీడల మోజులో గ్రామీణ సాంప్రదాయ క్రీడలో కనుమరుగవుతున్నాయి. అత్యధికంగా అభిమానించే క్రికెట్ క్రీడను సైతం 20 ఓవర్లకే పరిమితం చేస్తున్న రోజులు ఇవి. అయినా గ్రామీణ క్రీడగా పేరు ఉన్న బాల్ బ్యాట్మెంటన్ ను ప్రజలు ఆదరిస్తున్నారు. బోనకల్ మండలానికి చెందిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఈ క్రీడకు పూర్వ వైభవం తీసుకువచ్చి వందల సంఖ్యలో పథకాలను సాధించి రాష్ట్రస్థాయిలో అందరి ఆదరాభిమానాలు అందుకుంటున్నారు. ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దిన కోచ్ లింగయ్య కొత్త తరం క్రీడాకారులను ఎప్పటికప్పుడు తయారు చేస్తున్నాడు. బాల్ బ్యాడ్మింటన్ పై ఆసక్తి కలిగిన క్రీడాకారులను చేరదీసి వారికి ప్రతిరోజు క్రీడా నైపుణ్యం నేర్పుతున్నారు. అనేకమంది క్రీడాకారులను అక్కున చేర్చుకొని ప్రోత్సహిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బోనకల్లు మండలంలోని బోనకల్ నుంచి 300 మంది క్రీడాకారులు రాణిస్తున్నారు.

**స్టార్ ఆఫ్ ఇండియా క్రీడాకారులుగా పదిమంది ఎంపిక**

స్టార్ ఆఫ్ ఇండియా క్రీడాకారులుగా అనేకమంది రాణిస్తున్నారు. ఇందులో 10 మందికి స్టార్ ఆఫ్ ఇండియా, నలుగురికి ఆల్ ఇండియా బెస్ట్ ప్లేయర్ అవార్డులు కూడా దక్కాయి. ఇప్పటివరకు జరిగిన 42వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలలో ఆరుసార్లు తమ సత్తా చాటిన క్రీడాకారులు బోనకల్ సొంతం. ఇటీవల నేపాల్ లో జరిగిన సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ అంతర్జాతీయ పోటీల్లో బోనకల్లుకు చెందిన భూక్య ఉమా మహిళల విభాగంలో ఛాంపియన్ షిప్ సాధించింది. బాలుర విభాగంలో కూడా అత్యధికంగా శాంపియన్ షిప్ ల ను సాధించారు. 2020లో స్కూల్ గేమ్స్ ఛాంపియన్ షిప్ ను బోనకల్ క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. 2021లో మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి లో జరిగిన సీనియర్ ఛాంపియన్ షిప్ పోటీలలో మహిళల జట్టు ప్రథమ స్థానాన్ని సాధించింది. 2021లో సబ్ జూనియర్ విభాగం రాష్ట్రస్థాయి పోటీల్లో బాలికల జట్టు ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకుంది. 66వ జూనియర్ రాష్ట్రస్థాయి బాలికల విభాగంలో కూడా ప్రథమ స్థానంలో నిలిచింది. 2022లో హైదరాబాదులో జరిగిన 67వ సీనియర్ రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ పోటీలలో మహిళల జట్టు ప్రథమ స్థానాన్ని సాధించింది. 2022 - 2023 కు సంబంధించి గోదావరిఖనిలో జరిగిన 68వ సీనియర్ రాష్ట్ర శాంపియన్ షిప్ ను సైతం మహిళల జట్టు సాధించింది. గత ఏడాది బోనకల్ లో జరిగిన 67వ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు విజయం సాధించింది. ఈ జిల్లా జట్టులో బోనకల్ గ్రామానికి చెందిన క్రీడాకారుల ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. నిజామాబాద్ లో జరిగిన 41వ సబ్ జూనియర్ బాలికల రాష్ట్రస్థాయి పోటీలలో బోనకల్ క్రీడాకారులు ప్రథమ స్థానాన్ని సాధించారు. ఆర్మూర్ లో జరిగిన 42వ రాష్ట్ర ఛాంపియన్ షిప్ పోటీలలో బాలికల జట్టు ప్రథమ స్థానాన్ని సాధించింది. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ క్రీడా ప్రతిభ చాటిన పలువురు బోనకల్ క్రీడాకారులు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారు.

**ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు వర్తింపు:**

బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో ప్రాచుర్యం పొందిన క్రీడాకారులకు విద్య, కేంద్ర ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు వర్తింపు జరుగుతుంది. ఇదే రీతిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా క్రీడాకోటాను అమలు చేయాలని క్రీడాకారులు కోరుతున్నారు. ప్రతిరోజు బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో కఠోర సాధనను విద్యార్థులు అలవాటుగా మార్చుకుంటున్నారు. సోషల్ వెల్ఫేర్ గురుకులంలో చదివే 40 మంది బాలికలు పి ఈ టి సంధ్యారాణి, పిడి స్వాతి పర్యవేక్షణలో ప్రతిరోజు శిక్షణ పొందుతున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి సొసైటీతో పాటు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ లో మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు. 9వ తరగతి విద్యార్థిని కే మధులత సబ్ జూనియర్ సీనియర్ విభాగాల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తుంది. ఇదే క్రమంలో బోనకల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని టీ జ్యోతిర్మయి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని అత్యుత్తమ క్రీడా ప్రతిభ కనపరిచి అందరి మన్ననలు పొందుతుంది.



**కొత్తతరం క్రీడాకారులకు కఠోర శిక్షణ: కోచ్ అమరేసి లింగయ్య**

కొత్తతరం క్రీడాకారులను తయారు చేసేందుకు ప్రతిరోజు కఠోర శిక్షణ ఇస్తున్నట్లు కోచ్, ముష్టికుంట గ్రామానికి చెందిన అమరేసి లింగయ్య తెలిపాడు. లింగయ్య బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు కావడంతో తన ముగ్గురు కుమార్తెలకు బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శిక్షణ ఇచ్చేవాడు. ఈ సమయంలో అనేకమంది విద్యార్థులు శిక్షణ వైపు రావడం, ఆ శిక్షణ చూసి తాము కూడా బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులుగా తయారు కావాలని మక్కువ చూపేవారు. దీంతో తన ముగ్గురు కుమార్తెలతో పాటు ఆసక్తితో వచ్చిన మిగిలిన క్రీడాకారులకు కూడా శిక్షణ ప్రారంభించాడు. ఈ విధంగా తొలుత బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులకు బీజం పడింది. ప్రతి ఏటా క్రీడాకారుల సంఖ్య పెంచుకుంటూ పోవడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలువుల క్రీడాకారులు పథకాలు సాధించటంతో వాల్ బ్యాడ్మింటన్ క్రీడకు బోనకల్ క్రీడాకారులు వన్నె తెచ్చారు. రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్, జిల్లా అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పని చేస్తున్నాను. తన కుటుంబ పోషణ కోసం మండల కేంద్రంలో చిన్నపాటి డబ్బా కొట్టు పెట్టుకొని జీవిస్తున్నాను. బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు పై ఉన్న మక్కువతో దానిని వదులుకోలేక అనేక ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూనే 300 మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేశాను.

# మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంపు... పనికి భద్రత కల్పించాలి

## -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుబెజవాడ రవిబాబు....ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు





**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**
పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని పనికి సరైన భద్రత కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు అన్నారు. సోమవారం స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పురపాలక సంఘం కార్మికుల జనరల్ బాడీ సమావేశములో ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయని దానికి అనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని పనికి భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ %ద% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ. మున్సిపల్ రంగంలో ప్రాణాలకు తెగించి ప్రభుత్వ సూచనలు పాటిస్తు ప్రజల ప్రాణాలే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా ఎండనక వాననక దుమ్ము ధూళి వ్యర్థ పదార్థాలను తొలగిస్తు అనారోగ్యాల పాలవుతున్న పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చేది అతితక్కువ వేతనాలు వాటితో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మిక కుటుంబాలు బ్రతుకు భారమై అప్పుల పాలవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మిక సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇయస్ఐ గుర్తింపు కార్డులు అందించి,రక్షణ పరికరాలు, యూనిఫాం, కార్మికులకు సేఫ్టీ కోసం యాప్రాన్లు విధిగా అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు చటారి నాగేంద్రం, పుల్లూరి నరేష్, గద్దల శ్రీకాంత్, చటారి కుమార్, ఎంద్రపల్లి చిన్న, చిలివేరు సురేష్, గద్దం మారతమ్మ, రుద్రారపు నాగమ్మ, గద్దల కుమారి, ఆర్. మారతమ్మ, జి. లక్ష్మి, కనకపుడి అనూ తదితరులు పాల్గొన్నారు..